క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(బారకాసు): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖ ర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో తొమ్మిదో డివిజన్‌కు చెందిన పలువురు పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా గురువారం కలి శారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అభినం దనలను తెలియజేశారు.

ఆహార పొట్లాల అందజేత



నెల్లూరు(వీఆర్సీసెంటర్): రంగనాయకులపేట సమీపంలోని దర్గా వద్ద పేదలకు ఆహార పొట్లాలను దివ్యాంగుల ఐక్య సంఘం ఆధ్వ ర్యంలో గురువారం పంపిణీ చేశారు. సినీ నటుడు అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు సనావుల్లా, జక్కావుల్లా, గుమ్మడి శీనయ్య, అక్షయ్‌కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

రావణ దహనం నేడు

నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద రావణ దహన కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు నిర్వహించనున్నామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలి పారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం ఆయన పర్యవేక్షిం చారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

నెల్లూరు(అర్బన్): కలిగిరి మండలం రావుల కొల్లు ఆశ వర్కర్‌పై రాజకీయ వేధింపులకు పాల్పడటం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ విమర్శిం చారు. ఆశ వర్కర్ విజయమ్మను టీడీపీ సర్పం చ్ కుట్రతో అధికారులు తొలగించడాన్ని నిర సిస్తూ కలెక్టరేట్ వద్ద పలువురు కార్యకర్తలు చేపట్టిన రిలే దీక్షలు గురువారంతో ఏడో రోజుకు చేరుకున్నాయి. ఆశ వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్య దర్శి రెహనాబేగం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, పెంచలనర్సయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజా తదితరులు పాల్గొన్నారు.

వర్షం పడిందా.. కోతే..!

- విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం
- అధికారుల ఆదేశాలు బేఖాతర్
- నగరంలో ఇదీ దుస్థితి



33 కేవీ విద్యుత్ టవర్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే తమ లక్ష్యమని ఎస్పీడీసీఎల్ అధికారులు తరచూ ప్రకటనలు చేస్తున్నా, క్షేత్రస్థాయిలో అది వాస్తవ విరుద్ధంగా ఉంటోంది. దీనికి చక్కటి ఉదాహరణగా నెల్లూరు నగరం నిలుస్తోంది. ఏ మాత్రం వర్షం కురి సినా, సింహపురిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతోం ది. 33 కేవీ ద్వారా సరఫరా అయ్యే విద్యుతే నిలిచి పోతోందంటే ఆశ్చర్యం కలుగుతోంది. చిన్నపాటి గాలులు, చిరుజల్లులకే సరఫరా స్తంభిస్తోందంటే విద్యుత్ వ్యవస్థ ఎంత సమర్థంగా పనిచేస్తోందో అర్థమవుతుంది.

కొరవడిన పర్యవేక్షణ

నవలాకులతోటలోని 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి నగరంలోని నవాబుపేట మార్కెట్ యార్డ్, హర నాథపురం, కిసాన్‌నగర్, వెంకటేశ్వరపురంలో గల సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా అవుతోంది. వీటి పరిధిలో వేలాది మంది వినియోగదారులున్నారు. అయితే విద్యుత్‌ను సరఫరా చేసే 33 కేవీ లైన్లు కాలం చెల్లినవి కావడం.. పర్యవేక్షించే వారు కరువ వడంతో వర్షం పడిన సమయాల్లో ఫీడర్లు ట్రిప్ అవుతున్నాయి. దీంతో సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. కొన్ని గంటల పాటు సమస్య తలెత్తుతుండటంతో వినియోగదారులు అసహనా నికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి నాణ్యమైన విద్యుత్‌ను అందించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి..?



విద్యుత్ బిల్లులు చెల్లించడంలో ఒక్క రోజు ఆల స్యమైనా సిబ్బం ది వచ్చి కనెక్షన్‌ను కట్ చేస్తారు. అయితే వర్షం పడిన ప్రతిసారి సర ఫరా నిలిచిపోతోం ది. దీనిపై వారు ఏ సమాధానం చెప్తారు. అర్ధరాత్రి వేళ సరఫరా నిలిచిపోతుండటం తో మా బాధలు వర్ణనాతీతం. బిల్లులను వసూలు చేయడంలో చూపే శ్రద్ధను కరెం ట్ ఇవ్వడంలో చూపితే బాగుంటుంది.

– కాలేషా, జనార్దన్‌రెడ్డి కాలనీ

మెయిన్ సప్లయ్ పోయిందంటున్నారు



వారంలో నాలుగు రోజుల్లో రాత్రి వేళ విద్యుత్ సరఫరా నిలిచిపోతోం ది. రాత్రి ఒంటి గంట, రెండు, మూడు, నాలుగు గంటల సమయాల్లో సరఫరాను నిలిపేస్తున్నారు. సంబంధిత సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేస్తే మెయిన్ సప్లయ్ పోయిందని సాకులు చెప్తున్నారు. సరఫరా లేక తీవ్ర ఇబ్బందిగా ఉంటోంది.

– రమేష్, భగత్‌సింగ్ కాలనీ

అందమైన ‘బొమ్మల కొలువు’



అమెరికాలోని మిషిగన్‌లో బొమ్మల కొలువు



మైపాడు గేట్ సెంటర్‌లో..



పప్పులవీధిలో..

నెల్లూరు(బృందావనం): హరనాథపురానికి చెందిన సాయిదివ్య అమెరికాలోని మిషిగన్‌లో పదేళ్లుగా నివాసం ఉంటున్నారు. అక్కడే నివసిస్తున్న తెలుగు కుటుంబాలకు చెందిన శ్రుతి, కృష్ణకుమారి, దీప్తి, ధనుశ్రీ, సౌమ్య, రమ్య, నేత్ర తదితరులతో కలిసి దసరా సంబరాలు జరుపుకొంటారు. ఇందులో భాగంగా బొమ్మల కొలువును వీరు అందంగా తీర్చిదిద్దారు.

- మైపాడు గేట్ సెంటర్ సమీపంలో నివాసం ఉం టున్న రఘుకుమార్, ప్రతిభ దంపతులు బొమ్మల కొలువును నేత్రపర్వంగా తీర్చిదిద్దారు. ఇరుగు పొరుగు వారిని పిలిచి పసుపు, కుంకుమ, తాంబూ లాలను అందజేస్తున్నారు.

నెల్లూరు సిటీ: పప్పులవీధిలోని నిత్యానంద వేద సంస్కృత పాఠశాలలో బొమ్మల కొలువును మురళీ గీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వచ్చిన వారికి తాంబూలాలు, ప్రసాదాలను అం దజేశారు.

ఉత్పత్తి ధరలకు సరుకులు అందించాలి

- జాయింట్ కలెక్టర్ కార్తీక్



మాట్లాడుతున్న కార్తీక్

నెల్లూరు(అర్బన్): మండల కేంద్రాల్లో ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేసి ఉత్పత్తి ధరలకే నిత్యావసర సరుకులను ప్రజలకు అందించాలని జాయింట కలె క్టర్ కార్తీక్ ఆదేశించారు. కలెక్టరేట్లోని శం కరన్ హాల్లో గురువారం నిర్వహించిన ధరల స్థిరీకరణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, ఎర్రగడ్డలు, టమోటాల ధరలను అదుపులో ఉం చేందుకు హోల్‌సేల్, రిటైల్ వర్తకులతో మాట్లాడి ఇన్వాయిస్ ధరలకే సరుకులను కొనుగోలు చేయాలని సూచించారు. వీటిని ప్రజలకు ఉత్పత్తి ధరలకే అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వీటితో పాటు కం దిపప్పు, మినపప్పును అందుబాటులో ఉంచాలన్నారు. వ్యాపారులు తూకాల్లో మోసం చేయకుండా తూనికలు, కొలతల శాఖ అధికారులు దాడులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ధరల పెరుగుద లను అదుపులో ఉంచేందుకు హోల్‌సేల్ డీలర్లు సహకరించాలని కోరారు. జిల్లా పౌరసరఫ రాల శాఖ అధికారి వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడీ అనిత, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రో లర్ ఐజాక్, సివిల్ సప్లయ్స్ డీఎం లక్ష్మీనరసిం హరావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానాధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము కేన్సర్‌పై అవగాహన అవసరం

నెల్లూరు(అర్బన్): రొమ్ము కేన్సర్‌పై అవగా హన పెంచుకొని తగు జాగ్రత్తలు పాటిం చాలని మెడికవర్ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి రేడియేషన్ అంకాలజిస్ట్ ప్రియ పేర్కొన్నారు. రొమ్ము కేన్సర్ మాసోత్సవాన్ని పురస్కరించు కొని నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో రోగులు, వారి బంధువులకు అవగాహన సద స్సును గురువారం నిర్వహించారు.

వివాహిత అదృశ్యం

నెల్లూరు(క్రైమ్): వివాహిత అదృశ్యమైన ఘట నపై నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేశా రు. వివరాలు.. రామచంద్రాపురంలో నివాసం ఉంటున్న వంశీకృష్ణ, రమ్య దంపతులకు ఇద్దరు పిల్లలు. కూలీ పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించే వంశీకృష్ణ మద్యానికి ఇటీవల బానిస య్యారు. దీంతో దంపతుల నడుమ విభేదాలు పొడచూపాయి. ఈ క్రమంలో వీరి నడుమ తీవ్ర స్థాయిలో వాగ్వాదం బుధవారం రాత్రి చోటుచే సుకుంది. మనస్తాపానికి గురైన ఆమె ఇంటి నుంచి ఎటో వెళ్లిపోయారు. గాలింపు చర్యలు చేపట్టినా, ప్రయోజనం లేకపోవడంతో పోలీసు లకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ఇన్ స్పెక్టర్ అన్వర్‌బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీబీ నివారణకు సహకరించాలి



సమావేశాన్ని నిర్వహిస్తున్న ఖాదర్‌వలీ

నెల్లూరు(అర్బన్): జిల్లాలో టీబీని నివారించేందుకు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు సహకరిం చాలని ఏడీఎంహెచ్ఓ, జిల్లా టీబీ నివారణాధికారి ఖాదర్‌వలీ కోరారు. నగరంలోని నారాయణ మెడి కల్ కళాశాలలో గురువారం నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎక్స్‌రే, గళ్ల, ఇతర పరీక్షల ద్వారా నిర్ధారించిన టీబీ కేసులకు సంబంధించిన వివరా లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు సకాలంలో అంద జేయాలని కోరారు. అనంతరం పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

రతన్‌టాటాకు నివాళి



పురం సెంటర్‌లో రతన్‌టాటా చిత్రపటానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 54వ డివిజన్ నే తలు నివాళులర్పిం చారు. సలా మ్, ప్రకాష్, అస్లామ్, మున్నా, రఫీ, అశోక్, చోటూ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): ప్రముఖ వ్యాపారవేత్త రత న్‌టాటాను స్మరిస్తూ నగరంలోని జనహిత వాత్సల్య నిరాదర బాలల కేంద్ర ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి గురువారం నివాళులర్ పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఏపీ హెల్త్ ఎడ్యుకేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చేజర్ల సుధాకర్‌రావు, కేంద్ర కార్యని ర్వాహక కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

- పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటాను స్మరిస్తూ సింహపురికి చెందిన చిత్రకారుడు అమీర్‌జాన్ వాటర్ కలర్స్‌తో ఆయన చిత్రాన్ని తీర్చిదిద్ది ఘనం గా నివాళులర్పించారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వర

రాజరాజేశ్వరి అమ్మవారికి కిరీటం బహూకరణ



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారి అలంకరణ కోసం రాగిపై బంగారు పూత వేసిన కిరీటాన్ని భక్తులు గురు వారం సమర్పించారు. నగరానికి చెందిన రావులప ల్లి వెంకట్రామానాయుడు, సులోచనమ్మ దం పతులు బహూకరించారని ఈఓ కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రధానార్చకుడు రఘురామ్మూర్తి పాల్గొన్నారు.



మల్లేశ్వరస్వామి దేవస్థానంలో..



దుర్గాదేవి అలంకారంలో రాజరాజేశ్వరి అమ్మవారు



ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో..



కామిశెట్టి మహాలక్ష్మి ఆలయంలో..



ధర్మరాజస్వామి దేవస్థానంలో..



వైభవలక్ష్మి ఆలయంలో..

దుర్గమ్మా.. నమోస్తుతే



మూలస్థానేశ్వరాలయంలో..



కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో..

నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్స వాలను పురస్కరించుకొని అమ్మవారు విశేషాలం కారాల్లో కొలువుదీరి భక్తులను కటాక్షిస్తున్నారు. ఆలయాలకు భక్తులు విశేషంగా తరలివచ్చి జగజ్జ ననిని దర్శించుకొని ప్రణమిల్లుతున్నారు.

- నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మ వారు దుర్గగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా రా వులపల్లి వెంకట్రామానాయుడు, సులోచన, సన్నపు రెడ్డి పెంచలరెడ్డి, పద్మావతి, నంబూరి సుబ్బానా యుడు, రాజమ్మ దంపతులు వ్యవహరించారు.
- మూలాపేటలోని కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థా నంలో అమ్మవారు దుర్గగా దర్శనమిచ్చారు. ఉభ యకర్తలుగా అభిమన్యు, సత్యవతి దంపతులు వ్యవహరించారు.
- స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమి చ్చారు. మూలవర్లను కుంకుమ, నిమ్మకాయలతో అలంకరించారు. ఉభయకర్తలుగా డాక్టర్ కొలపర్తి సుబ్రహ్మణ్యం, సీతాలక్ష్మి, డాక్టర్ వెంకటసునీల్ కుమార్, లావణ్య, అనుమాలశెట్టి కిషోర్, వాణి, నిడమానూరు మాలకొండయ్య, రజనిప్రియ దం పతులు వ్యవహరించారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థా నేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు దుర్గగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి, ప్రశాంతి, కొడవలూరు సుబ్బారెడ్డి, శైలజ, నర్రా రూపేష్‌కుమార్‌రెడ్డి వ్యవహరించారు.
- కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు దుర్గగా దర్శనమిచ్చారు. ఉభయకర్త లుగా ముప్పాళ్ల ఉమాశంకర్, తనూజ, బాలవెంకట అశోక్, అనూరాధ దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పంచాగ్నుల సోదరులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని కామిశెట్టి మహాలక్ష్మి దేవ స్థానంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమి చ్చారు. ఉభయకర్తలుగా దూబగుంట శేషాద్రి, లక్ష్మి దంపతులు వ్యవహరించారు.
- సంతపేట కంసాలివీధిలోని భ్రమరాంబ సమేత హరిహరనాథస్వామి దేవస్థానంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా భరత్‌కుమార్, పద్మప్రియ, మనోహరి, వెంకటకృ ష్ణచైతన్య, లక్ష్మి వ్యవహరించారు.
- సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు దుర్గగా దర్శన మిచ్చారు. ఉభయకర్తలుగా అవిలాల మురళి, మాధవి దంపతులు వ్యవహరించారు.
- అయ్యప్ప దేవస్థాన ప్రాంగణంలోని గురు వాయూర్ మహావిష్ణు ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు.
- సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు లలితాపరమేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఇందుకూరు గురుస్వామి, రత్నమ్మ, చిల్లకూరు వేణుగోపాల్ రెడ్డి, వెంకటశేషమ్మ దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థా నంలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా దర్శనమి చ్చారు. ఉభయకర్తలుగా రాంబాబు, పద్మ దం పతులు వ్యవహరించారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరం లో అమ్మవారు భవానిగా దర్శనమిచ్చారు. ఉభ యకర్తలుగా తాతా వెంకటకిషోర్‌కుమార్, హేమ లత దంపతులు వ్యవహరించారు.
- విరాట్‌నగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థా నంలో అమ్మవారు పార్వతీదేవిగా దర్శనమి చ్చారు. ఉభయకర్తలుగా కందుకూరు చెంగయ్య, లక్ష్మీసరస్వతమ్మ దంపతులు వ్యవహరించారు.
- వేదాయపాళెంలోని కృష్ణ మందిరంలో గల వైభవ లక్ష్మి ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మిగా దర్శన మిచ్చారు. ఉభయకర్తలుగా దీపక్, శ్రీదేవి, వాకాటి జ యగోపాల్, జయలక్ష్మి దంపతులు వ్యవహరించారు.
- సుజాతమ్మ కాలనీలోని అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారు చండీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయ కర్తలుగా డాక్టర్ భాస్కర్, ఆండాళ్, సుధాకర్, దశర థరామిరెడ్డి, పద్మజ వ్యవహరించారు.

నెల్లూరు సిటీ: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మిగా దర్శనమిచ్చారు. ప్రధా నార్చకుడు భాస్కరాచార్యులు, ఈఓ వేమూరి గోపీ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలోని శ్రీదేవీ, భూదేవీ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థా నంలో స్వామివారికి సుదర్శన యాగాన్ని నిర్వహిం చారు. ధన్వంతరి అలంకారంలో రాత్రి దర్శనమి చ్చారు. సాంస్కృతిక ప్రదర్శనలను జనహిత వాత్సల్య బాలబాలికలు నిర్వహించారు. ఉభయక ర్తలుగా పసుపులేటి శ్రీనివాసరావు, వెంకటరమ ణారెడ్డి, విజయలక్ష్మి, అనంతయ్య, లక్ష్మీసుజాత, నరసాపురం ప్రసాద్, రమాదేవి వ్యవహరించారు. ఆలయ చైర్మన్ దొరసాల నాగిరెడ్డి, ప్రధానా ర్చకుడు సాయిభరద్వాజ పాల్గొన్నారు.



మహాలక్ష్మి దేవస్థానంలో..



సీతారామస్వామి మందిరంలో..



మహావిష్ణు ఆలయంలో..



వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో..



అష్టలక్ష్మి ఆలయంలో..



హరిహరనాథస్వామి ఆలయంలో..



వేదగిరిలో..



వెంకటేశ్వరస్వామి ఆలయంలో..